క్లుప్తంగా

పాఠశాలకు డ్రమ్ వితరణ



పెబ్బేరు: మండలంలోని కంచిరావుపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం పూర్వ విద్యార్థి డ్రమ్స్ వితరణ చేశారు. పాఠశాలలో 1985 పదో తరగతి చదివిన యుగేందర్‌రెడ్డి విద్యార్థులకు డ్రమ్స్ పరికరాలు వితరణ చేయడంతో పాటు 26 జనవరిని పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులు అందిస్తానని ఆయన చెప్పారని ప్రజాప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వరిని వెదజల్లే పద్ధతిలో అధిక దిగుబడులు

పెబ్బేరు: యాసంగిలో వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడర్ విధానంలో వరి సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మంగళవారం మండలంలోని జనుంపల్లిలో రైతులకు వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయంపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పలు సూచనలు చేశారు. వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులోనే పంటలకు ఎరువులను వేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ చంద్రమౌళి, ఏఈఓ నరేష్, రైతులు చెన్నయ్య, రాముడు, అంజనేయులు, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీ అమ్మవారికి పూజలు



పెబ్బేరు: మండల కేంద్రంలోని చౌడేశ్వరీదేవి అమ్మవారిని మంగళవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకాపు శివసేనారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శివసేనారెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, రాములుయాదవ్, గంధం రంజిత్, రాములు, నర్సింహ్మ, సర్వేష్, పాండుసాగర్, ఆవుల రమేష్, శివశంకర్‌యాదవ్, యాదగిరి, శివ, రమేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సీఐకి సన్మానం



వనపర్తి క్రైం: వనపర్తి సీఐగా విధులు నిర్వహించిన ప్రవీణ్‌కుమార్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. పోలీస్‌శాఖ తరఫున ఎక్కువ రక్తదాన శిబిరాల్లో సహకరించిన సీఐ ప్రవీణ్‌కుమార్‌కు గవర్నర్ నుంచి అవార్డు, రజత పతకం రావడంతో దానిని మంత్రి నిరంజన్‌రెడ్డి బహూకరించారు. కార్యక్రమంలో ఖాజాకుత్బుద్దీన్, కృష్ణసాగర్, గోనూరు యాదగిరి, పాష ఉన్నారు.

కాండం తొలుచు పురుగు నివారించాలి



మదనాపురం: మండలంలోని అజ్జకొల్లులో మంగళవారం వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి మున్నా సూచనల మేరకు ఏఈఓ అనిత క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని రైతుల పొలాల్లో తిరుగుతూ పంట సస్యరక్షణ చర్యలను వివరించారు. వరి నాట్లు వేసి 15 రోజుల కాలపరిమితి కావస్తున్న నేపథ్యంలో పిలకల దశలోనే వరినాట్లు ఉన్నాయన్నారు. పంటలో అక్కడక్కడ కాండం తొలుచు పురుగు, లద్దె పురుగు లక్షణాలు కనిపిస్తున్నాయని, అదేవిధంగా జింక్ లోపం గుర్తించామని పేర్కొన్నారు.

స్థలం కేటాయింపు

వనపర్తి క్రైం: రజక సంఘం భవన నిర్మాణానికి జిల్లా కేంద్రంలో కేటాయించిన స్థలాన్ని మంగళవారం సర్వేయర్ భాస్కర్, సంఘం నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి కృషితో నాగవరం తండా సమీపంలోని 411 సర్వే నెంబర్‌లో 10 గుంటల ప్రభుత్వ భూమిని రజక సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు సంఘ గౌరవ అధ్యక్షుడు శ్రీనువాసులు అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు విజయ్ ఉన్నారు.



ఆడపిల్లలపై వివక్ష చూపడం సరికాదు

వనపర్తి క్రైం: ఆడపిల్లల పుట్టుకపై తల్లిదండ్రుల ఆలోచన మారాలని భారత మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని వారి స్వగృహంలో బాలికలకు ఆమె మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో జయమ్మ, రమేష్ తదితరులు ఉన్నారు.

అమరచింత: జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ బాలికల పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు బాలికలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బహుమతులను అందించారు. బాలికలను ఆదరిద్దాం, వారిని చదువుకోనిద్దాం అంటూ నినాదాలు చేశారు.

పాన్‌గల్: ఆడపిల్లలపై వివక్ష చూపకుండా మగపిల్లలతో వారిని సమానంగా చూడాలని కస్తూర్బా విద్యాలయం ఎస్‌ఓ హేమలత అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్‌వీకే ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నేటి సమాజంలో మగపిల్లలకు దీటుగా అన్ని రంగాల్లో ఆడపిల్లలు రాణి



పాన్‌గల్‌లో మాట్లాడుతున్న కస్తూర్బా విద్యాలయం ఎస్‌ఓ

స్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బాలికల ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లలిత, పార్వతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. జెడ్పీటీసీ భార్గవి బుద్దారం గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు. వారి పరిస్థితులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికలకు చాక్లెట్లు పంచారు. అనంతరం గోపాల్‌పేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి బాలికల దినోత్సవ వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఖిల్లాఘనపురం: బాలికలు బాలురతో సమానంగా ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని సామాజిక కార్యకర్త కమ్మరి గోపి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, శారద, అరుణ, జ్యోతి, సుధా, కృష్ణవేణి, వేదవతి, జయశ్రీ,రూప, సుమలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి: అయ్యవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామిక వికాసకేంద్రం ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మీసాల మహేష్, ప్రధానోపాధ్యాయుడు బుసిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అలివేలమ్మ, పవన్‌కుమార్, హైమావతి ఉన్నారు.



వనపర్తిలో..



గోపాల్‌పేటలో..



అమరచింత అంగన్‌వాడీ కేంద్రంలో..



ఖిల్లాఘనపురం బాలికల ఉన్నత పాఠశాలలో..

నిందితులను కఠినంగా శిక్షించాలి



వనపర్తి క్రైం: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహానికి ఏర్పాటు చేసిన దిమ్మె, శిలాఫలకాన్ని కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో ధ్వంసమైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య దిమ్మె, శిలాఫలకాన్ని మంగళవారం వారు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ బాలకిష్టయ్య పేదల కోసం ఉచిత వైద్యం అందించారని, ఆయన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేకుండా జీవించిన మహనీయుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం పద్ధతి కాదన్నారు. అలాగే అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ధ్వంసమైన బాలకిష్టయ్య విగ్రహ దిమ్మె, శిలాఫలకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, నాయకులు బాలు, గోపాల్, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, రాములు, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, చుక్క సత్యం, నారాయణ, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

నాగల్‌కడ్మూర్‌లో బండారు ఉత్సవం

అమరచింత: మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో మంగళవారం రేణుకాఎల్లమ్మ బండారు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కురుమలు ఐదేళ్లకోసారి నిర్వహించే బండారు ఉత్సవాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో చేశారు. అమ్మవారి ఆలయం ఎదుట పటం ఏర్పాటు చేసి అమ్మవారికి పొట్టేళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. బండారు చల్లుకున్న వారికి బంధువులు కొత్త బట్టలు పెట్టి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం జోకాలే జోకా అన్న పూనకాలతో నిండిపోయింది.

ఘనంగా జములమ్మ ఉత్సవాలు

మండల కేంద్రంలో మంగళవారం జములేశ్వరి



పూజలో పాల్గొన్న భక్తులు

మాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి భక్తులు మొక్కులు తీర్చుకొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ అధ్యక్షుడు మంగలి నరసింహులు ఏర్పాట్లు చేశారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మదనాపురం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మంగళవారం మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అజ్జకొల్లుకు చెందిన శ్రీనివాస్‌యాదవ్ తన అనుచరులతో పాటు వివిధ పార్టీల నుంచి 100 కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని రేవంత్ స్వగృహంలో ఆయన నాయకులకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఒక్కరూ పని చేయాలని, ప్రజల పక్షాన నిలబడి



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అజ్జకొల్లు నాయకులు

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



అమరచింతలో ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి

కొత్తకోట/అమరచింత/ఆత్మకూర్: ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు జీఓ 317లో నష్టపోయిన ఉపాధ్యాయులకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తకోట, ఆత్మకూర్, మదనాపురం, అమరచింత మండలాల్లోని స్కూల్స్, కళాశాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంతో తపస్ ఎల్లప్పుడు ముందుంటుందని, ఒక్కసారి తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని లెక్చరర్లను కోరారు. రాష్ట్రంలో 536 మండలాలకు గాను కేవలం 18 మంది ఎంఈఓలు ఉన్నారని, 6,500 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయుడితో బోధన కొనసాగుతుందని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కరుణ, తపస్ జిల్లా అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సుభాష్, రాఘవేంద్రచారి, అరవింద్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వర్, నారాయణ, కృష్ణయ్య ఉన్నారు.

ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు

సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అద్దాలను ఇస్తున్నామని డీపీఓ సురేష్‌కుమార్, జెడ్పీ సీఈఓ శ్రావణ్‌కుమార్, జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది శిబిరానికి వచ్చిన ప్రజలకు కంటి వైద్య సేవలు అందేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో కంటివెలుగు క్వాలిటీ అధికారిణి పుష్పలత, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, అఫ్జల్, కతలప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, కమిషనర్ జాన్ కృ



గోవర్ధనగిరిలో కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ శ్రావణ్‌కుమార్

పాకర్, వైద్యులు హరినాథ్‌రెడ్డి, దీపిక, రంజిత్‌రెడ్డి, శివలీల, నిఖిత, ప్రవీణ్‌కుమార్, సౌజన్యలత, రాంచందర్‌రెడ్డి, మక్బూల్ పాష, వంశీకృష్ణ, ఎంపీఓలు నరసింహులు, రఘురాములు, ఎంపీపీలు గుంత మౌనిక, పీఏసీఎస్ అధ్యక్షుడు వాసుదేవారెడ్డి, ప్రత్యేక అధికారి రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలి

ఖిల్లాఘనపురం: మండలంలో అర్హులైన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని బీఎస్పీ వనపర్తి అసెంబ్లీ ఇంచార్జ్ మొల్గర తిరుమలేష్, మండల అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ అన్నారు. మండలానికి ఇప్పటి వరకు మంజూరైన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వివరాల కోసం ఎంపీడీఓ విజయ్‌కుమార్‌కు మంగళవారం వారు వినతిపత్రం ఇచ్చారు. అదేవిధంగా దళిత బంధు పథకం ఎస్సీలందరికీ అందించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో రమేష్, హనుమంతు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భుజంగరావు గెలుపునకు కృషి

పాన్‌గల్: పాలమూరు, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌టీయూ టీచర్స్ యూనియన్ బలపర్చిన అభ్యర్థి భుజంగరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఉపాధ్యాయులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సురభి శ్రీనివాస్‌రావు, హరిప్రసాద్, రాజవర్ధన్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు వనపర్తి విద్యార్థులు

వనపర్తి క్రైం: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఈనెల 28, 29న జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో వనపర్తి జిల్లాకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని మాస్టర్ ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. వనపర్తికి చెందిన శివ నాయుడు 45 కేజీల విభాగంలో, శ్రావంత్ 48 కేజీల విభాగంలో జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొననున్నారు. ఈసందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను మంత్రి నిరంజన్‌రెడ్డి శాలువాతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో మంచి ప్రతిభకనబర్చి వనపర్తికి పతకాలు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ సభ్యులు స్వామి, వెంకటేష్, మహేష్, శివకృష్ణ, మురళి, దీక్షిత్ తదితరులు ఉన్నారు.

రాతలో నైపుణ్యం ఉండాలి

అమరచింత: విద్యార్థులు చదువుతో పాటు మంచిగా రాయడం అలవర్చుకోవాలని రైటింగ్ స్పెషలిస్ట్ ప్రభాకర్ దత్త అన్నారు. పట్టణంలోని విజేత పాఠశాలలో ఐదు రోజుల నుంచి విద్యార్థులకు రైటింగ్ స్కిల్స్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో విజేత పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ, ప్రిన్స్‌పాల్ మోహన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వీపనగండ్ల: మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న బత్తుల కృష్ణయ్యను మంగళవారం పీసీసీ కార్యదర్శి అభిలాష్‌రావు పరామర్శించారు. బత్తుల కృష్ణయ్య ఆరోగ్యం కుదుటపడేందుకు మెరుగైన వైద్యం చేయించాలని, అందుకు తనవంతు సహకారం అందిస్తానని బాధిత కుటుంబ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీరయ్యయాదవ్, వెంకట్‌రెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

ఆత్మకూర్: ప్రతి ఒక్క ఓటరుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని, బూత్ లెవల్ అధికారులు ఈకార్యక్రమాన్ని త్వరతగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ సింధూజ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశమయ్యారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గతంలో తమకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని బీఎల్‌ఓలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈవిషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

ఓటు హక్కుపై అవగాహన తప్పనిసరి

పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు హక్కు విలువ, రాజ్యాంగం కల్పించిన హక్కులు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈనెల 26వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కు ప్రాముఖ్యత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భం



పాన్‌గల్‌లో పోటీలో పాల్గొన్న విద్యార్థులు

గా కళాశాల ప్రిన్సిపాల్ డీఎస్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతు ఓటుహక్కు ఆయుధంలా పనిచేస్తుందని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు టీజే విశ్వేశ్వర్, భాగ్యవర్ధన్‌రెడ్డి, సునీల్‌కుమార్, కురుమూర్తి, శ్వేత, పావని, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): అర్హులందరికీ ప్రభుత్వం పింఛన్లు అందించి ఆదుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాండు డిమాండ్ చేశారు. మండలంలోని పామిరెడ్డిపల్లిలో మంగళవారం కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రతి గ్రామంలో బూత్ కమిటీలను నియమించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. కార్యక్రమంలో రమేష్, శివ, మల్లయ్య, ఖదీర్, శాంతయ్య, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాండు

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

చిన్నంబావి: మండలంలోని పెద్దదగడకు చెందిన చింతల రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఎన్నికయ్యారు. మంగళవారం గాంధీభవన్‌లో రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు రమేష్ తెలిపారు.

వసతులు కల్పించాలని ఆస్పత్రి ఎదుట ధర్నా

అమరచింత: మండల కేంద్రంలోని డీఎంఆర్‌ఎం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్‌ను నియమించడంతో పాటు వసతులను కల్పించాలంటూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మంగళవారం ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాపంథా మండల కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఆస్పత్రి కొనసాగుతున్న రెగ్యులర్ డాక్టర్లు లేకపోవడంతో రోగులు సరైన వైద్యం అందక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు దాపరించాయని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో 20 వేల జనాభా ఉందని, మండల వ్యాప్తగా 40వేల పైచిలుకు జనాభా ఉన్నా సరైన సౌకర్యాలతో కూడిన ఆస్పత్రి లేక



ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. మహిళల కోసం మహిళా డాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆస్పత్రి డాక్టర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాజు, సామేలు, కురుమన్న, అంజనేయులు, మునెప్ప, భక్తరాజు, నాగరాజు, జిలాని, బీమన్న పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

వీపనగండ్ల: మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నిర్మిస్తున్న పనుల్లో మిగిలిన కొద్దిపాటి పనులను సత్వరమే పూర్తి చేయాలని మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు కల్వరాల, గోపల్‌దిన్నె, గోవర్ధనగిరి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. 4వ స్టేజీలో ఉన్న విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరుచడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్ర శ్రీనివాసులు, భారతి, సీఆర్పీ వెంకటేష్ ఉన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

పాన్‌గల్: మండలంలోని గోప్లాపూర్‌కు చెందిన ఉపాధ్యాయుడు సురభి శ్రీనివాస్‌రావు కూతురు సాయి మౌర్య తన తాత, నానమ్మల జ్ఞాపకార్థం స్థానిక విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. రూ. 50 వేల విలువ చేసే సైకిళ్లను మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఏడుగురు బాలికలకు ఎస్‌టీయూ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సదానంద గౌడ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, హరిప్రసాద్, రాజవర్ధన్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, హెచ్‌ఎంలు విష్ణువర్ధన్‌రెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 90100 68317
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com